# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 07 జూలై 2024

పేజీలు : 8


## ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్, మండలాల్లో తప్పనిసరిగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 06) : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మున్సిపల్, మండల పరిధిలో తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జూలై 8 నుండి మండల స్థాయిలో తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఆయా కార్యాలయాల్లో ప్రజావాణి ఉంటుందని ఆయన తెలిపారు. మండల, మున్సిపల్ పరిధిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల, మున్సిపల్ ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఆగి ఉన్న బైకును ఢీ కొట్టిన లారీ

### 8 ఏళ్ల బాలుడు మృతి



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 06) ః బతుకుదెరువు కోసం 20 సంవత్సరాల క్రితం ఓ పాలిష్ యూనిట్లో కూలీగా ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్న ఓ కుటుంబంలో విషాదం నెలకొంది. శనివారం ఉదయం ఎప్పటిలాగానే తన కూతురు కుమారుడుని తాండూరు పట్టణంలోని విజయ విద్యాలయ స్కూల్‌కి పంపించడానికి గౌతాపూర్ అనుబంధం గ్రామమైన గోపన్పల్లి పాలిష్ యూనిట్లో నుండి బైకుపై ఏపీ 29 ఎం ఎఫ్ 51 53 తీసుకెళ్తున్నాడు. మార్గమధ్యలో గౌతాపూర్ చౌరస్తా వద్ద లారీ బైక్‌ను ఢీ కొట్టడంతో బైకుపై ఉన్న విద్యార్థి జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ అజాగ్రత్తతో నిండు ప్రాణం బలి కొన్నాడు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడించారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం అనంతరంకుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# నవ్వి పోదురుగాక నాకేటి.!

- పట్టణం నలుమూలలా తవ్వేసి చేతులెత్తేసిన ఆర్ అండ్ బి అధికారులు
- రోడ్డు నిర్మాణంలో నిబంధనలకు నీళ్లు
- అధికారుల తీరుతో ప్రజల ఇక్కట్లు
- ఉన్న రోడ్డును తవ్వి... పనులు చేపట్టకుండా చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- బస్టాండ్ వద్ద గోతిలో నీరు నిలిచి బస్సుల రాకపోకలకు తీవ్ర ఆటంకం
- మాడ్గుల రోడ్డులో గోతులు తీశారు... సిసి వేయడం మర్చారు
- షాద్‌నగర్ రోడ్డులో ఆక్రమణలను తొలగించకుండానే...
- అండర్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం వెనుక అంతు చిక్కని రహస్యం.!
- ఇరుకుగా మారిన డబుల్ రోడ్డుపై పాదచారులు, వాహనదారుల ఇక్కట్లు
- వారాంతపు సంతరోజు చెప్పనలవి కాని ఇబ్బందులు
- మూలుగుతున్న రోడ్డు పనులను ముందుకు నడిపేందుకు...
- ఉన్నతాధికారులు స్పందించాలంటున్న స్థానికులు



మాడ్గులరోడ్డులో గోతులు వదిలేయడంతో వాహనాలరాకపోకలకు ఇబ్బందులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 06) : ఆమనగల్లు పట్టణంలో యేండ్ల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆమనగల్లు - షాద్‌నగర్ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకేస్తే పద అడుగులు వెనక్కి అన్న చందంగా నత్తనడకన సాగి స్థానికులను తీవ్ర వేదనకు గురిచేస్తున్నది. స్థానిక సురసముద్రం చెరువు కట్ట నుండి మొదలుకొని మాడ్గుల రహదారిలోని సందబావి వరకు చేపట్టే డబుల్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇప్పటికే ఆర్ అండ్ బి అధికారులు సురసముద్రం చెరువుకట్ట అలుగుపై ప్రస్తుతమున్న 8.5 మీటర్ల వెడల్పు, 65మీటర్ల పొడవు గల పాత వంతెనకు తోడు వంతెనకు ఇరువైపులా 9మీటర్ల వెడల్పుతో సుమారు 3కోట్ల రూపాయల నిధులతో మరో రెండు వంతెనలు నిర్మించారు. నిబంధనల ప్రకారం ఈ వంతెనల వెడల్పుకు తగ్గట్లుగా డబుల్‌రోడ్డు నిర్మించాల్సి ఉండగా కొత్త వంతెనలకు ఆనుకొని కుడి, ఎడమ వైపున ఉన్న కొన్ని నిర్మాణాలను తొలగించకుండానే అధికారులు సిసిరోడ్డును నిర్మించడమే కాకుండ బస్టాండ్ నుండి షాద్‌నగర్ రోడ్డులో ఎడమ వైపున ఉన్న కాంప్లెక్స్‌లు, ఇతర నిర్మాణాలను తొలగించకుండానే ఆదరబాదరగా అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతుండడంతో ఇక్కడ రోడ్డు ఇరుకుగా మారుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకు ఒకవైపున పెద్దల షాపింగ్ కాంప్లెక్స్‌లు కూల్చడానికి గుర్తుకురాని నిబంధనలు పేదలకు చెందిన ఇండ్లను కూల్చడానికి మాత్రమే ఆర్ అండ్‌బి అధికారులకు గుర్తుకు వచ్చాయా అని, నిబంధనలు గాలికొదిలి ఆదరబాదరగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వెనుక అసలు మతలబు ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. డబుల్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా

మిగతా 2లో

## మణికొండలో రాజుకున్న భూ వివాదం



మణికొండ, మేజర్‌న్యూస్ (జులై 06) ః మణికొండ మున్సిపల్‌లోని కోర్టు కేసులో నడుస్తున్న భూమిపై వివాదం రాజుకుంది. మణికొండ మున్సిపల్‌లోని ఈ నెల 5వ తేదిన మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో స్థానిక కౌన్సిలర్ బిట్టు పద్మారావు నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీ వద్ద సర్వే నెంబర్ 20లో ఉన్న 20 ఎకరాల 16 గుంటల భూమిలో కొంత భాగం టిఎస్ ఎస్ డిపిసిఎల్ సబ్ స్టేషన్ కోసం ప్రతిపాదన పెట్టగా నెక్నాంపూర్ వాసులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల వేణు తదితర 20 కుటుంబాలు సంబంధించిన భూమిని కౌన్సిల్ తీర్మాణంలో ఆర్జి వ్యతిరేఖిస్తూ మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తాతల కాలం నుండి భూమిలో సాగు చేస్తూ బతుకున్న మాకు న్యాయం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నగేష్, శంకర్, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మందు బాబులకు అడ్డాగా...

## బోగారం హెూలీ మేరీ కాలేజ్

- మద్యం మత్తులో ముగ్గురు విద్యార్థులు
- వేగంగా చెట్టుకు ఢీకొని ఒక విద్యార్థి మృతి
- మరో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు





కీసర, మేజర్‌న్యూస్ : బోగారం హెూలీమేరీ కళాశాల చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు మద్యం సేవించి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వేగంగా మూలమలుపు వద్ద చెట్టును ఢీకొట్టిన కారు ప్రమాదంలో ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందగా మరో విద్యార్థి కాలు విరిగి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఉన్న మరో విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి 108 వాహనం సిబ్బంది, కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఘట్కేసర్ లోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్న ముగ్గురు విద్యార్థులు బోగారం హెూలీ మేరీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. కాగా వారు శనివారం నాడు కళాశాలకు వస్తూ ఉదయం నుండి కళాశాల పరిసరాల్లో షిఫ్ట్ డిజైర్ కారులో చక్కర్లు కొట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో కీసర వైపుగా వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారులోని విద్యార్థులు మద్యం సేవించి బోగారం నుండి కాలేజ్ వైపుకు వెళుతున్నారు. ఈ క్రమంలో కళాశాల సమీపంలోని మూలమలుపు వద్ద వేగంగా వచ్చిలో అదుపు తప్పి ఓ చెట్టుకు షిఫ్ట్ కార్ బలంగా ఢీకొట్టింది. దాంతో కారు ముందు సీట్లో కూర్చున్న కలసాని రాజేందర్ (20) స్వస్థలం ధర్మపురి ఇంజనీరింగ్ విద్యార్థి ప్రమాదంలో అక్కడిక్కడే మరణించగా కారు నడుపుతున్న విశ్వతేజ్ (20) కి తలకు తీవ్ర గాయాలు కాగా రెండు కాలు విరిగాయి. ఇక మూడో విద్యార్థి యశ్వంత్ (20)కి స్వల్పగాయలైనట్లు తెలిపారు. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించి వారి సహాయంతో కారులోనిఆ విద్యార్థులను గంట పాటు శ్రేమించి బయటకు తీశారు. ఈమేరకు కారులో గాయాలైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, మరణించిన రాజేందర్ అనే విద్యార్థి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించిన కీసర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**మా బిడ్డలను రక్షణ లేదు హెూలిమేరి కళాశాల్లో...**

బోగారంలోని హెూలీ మేరీ ఇంజనీర్ కళాశాల విద్యార్థులు మధ్య మహమ్మారికి రోజురోజు చేరుతున్నాడు తెలుస్తుంది విద్యాభ్యాసం నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వారు బ్రేక్ సమయంలో ఏం చేస్తున్నారనే కనీస బాధ్యత మరిచి నిర్లక్ష్య వైఖరి వ్యవహరిశ్వరంతో విద్యార్థులు దొంగ చాటుగా మద్యం తీసుకువచ్చి కళాశాల పరిసరాల్లో సేవిస్తున్నట్టు అక్కడ స్థానికులు

మిగతా 2లో

## డబుల్‌రోడ్డు నిర్మా ణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



ఆమనగల్లు సురసముద్రం చెరువుకట్ట నుండి మాడ్గుల రోడ్డులోని సందబావి వరకు చేపడుతున్న డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నవి. ముఖ్యంగా మాడ్గుల రోడ్డులో కొంతమేర గోతులు తవ్వి వదిలేయడం తో రోడ్డు ఇరుకుగా మారి నిత్యం వాహన దారులు, పాద చారులు సైతం ప్రమాదపుటంచున ప్రయాణాలు సాగిస్తు న్నారు. అధికారులు వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసేలా కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి సత్వర చర్యలు చేపట్టాలి.

*– గుర్రం సురేష్, ఆమనగల్లు*

## రోడ్డు విస్థరణకు మా నివాసాల్లో కొంతభాగం తొలగించినా సరే



ఆమనగల్లు– షాద్‌నగర్ డబుల్‌రోడ్డు నిర్మాణంలో భాగంగా జాతీయ రహ దారి నుండి మాడ్గుల రోడ్డులోని సంద బావి వరకు రోడ్డు విస్థరణకు అవసరమైతే మా ఇండ్ల నిర్మాణాల్లో కొంతమేర తొలగించడానికి సహకరి స్తాం. ప్రస్తుతం గోతులమయంగా మారిన ఈ ఇరుకు రోడ్డులో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు వెడల్పు అయితే రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయి ఆమనగల్లు పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది. ఆర్ అండ్ బి అధికారులు వీలైనంత త్వరగా విస్థరణకు ఇచ్చిన మార్కింగ్ మేరకు తొలగింపు చర్యలు చేపట్టి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి.

# నవ్విపోదురుగాక నాకేటి..!

**మొదటిపేజీ తరువాయి...** రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముఖద్వారం ఎదుట గోతులు తవ్వి ఒకవైపు మాత్రమే సిసి చేయడంలో ఇటీవల కురిసిన వర్షాలకు సదరు గోతుల్లో నీరు నిల్చి బస్సుల రాకపోకలతో బురదగుంటను తలపిస్తుండగా, బస్సులు బస్టాండ్‌లోకి మరలడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. అంతేగాకుండా రాజీవ్‌చౌక్ నుండి మాడ్గుల రోడ్డులో జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ప్రహరీని ఆనుకొని ఉన్న చిరువ్యాపారుల డబ్బాలను తొలగించి పెద్దసైజు గోతులు తీసిన కాంట్రాక్టర్ సుమారు 25 రోజులవుతున్నా నేటికి సిసి నిర్మాణం చేపట్టకపోవడంతో పాటు ఇరుకుగా మారిన రోడ్డు పైనే చిరువ్యాపారులు పండ్లు, మాంసపు దుకాణాలు, ఇతర వస్తువుల విక్రయాలు జరుపుతుండడంతో వారాంతపు సంతరోజు వివిధ ప్రాంతాల నుండి



*బస్టాండ్ ముఖద్వారం మలుపువద్ద గోతులతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు*

వేలాదిగా తరలివచ్చే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఈ డబుల్‌రోడ్డు నిర్మాణానికి సంబంధించి మాడ్గుల రోడ్డులోని పలు నివాస గృహాల యజమానులు సైతం తమ నివాస గృహాలలో కొంతభాగం తొలగించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండగా అధి కారులు మాత్రం తీవ్ర అల సత్వం చూపుతుండడంతో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ ఆడిందే ఆట, పాడిందే పాట అన్న చందంగా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నిబంధనల మేరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలను తొలగించి నిబంధనల ప్రకారం డబుల్‌రోడ్డును నిర్మించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు, వివిధ మండలాల వాహన దారులు కోరుతున్నారు.




*షాద్‌నగర్ రోడ్డులో తొలగింపులులేకుండా చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులు*

## కొందరు కోర్టును ఆశ్రయించడం వల్లే నిర్మాణ పనుల్లో జాప్యం

ఆమనగల్లు పట్టణంలో చేపట్టిన డబుల్‌రోడ్డు పనులకు సంబంధించి షాద్‌నగర్ రోడ్డులోని బ్రిడ్జీ వద్ద కొందరు స్థల యజమానులు కోర్టును ఆశ్రయించడంతో రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం కలుగుతున్నది. ఈ విషయమై ఆర్ అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో కోర్టులో కౌంటర్ పిటీషన్ దాఖలు చేయడం జరిగింది. ఇప్పటికే కొంతమేర సిసి నిర్మాణం పూర్తిచేయగా అండర్ డ్రైనేజీ నిర్మాణం నిలిపివేయడం వల్ల తమ నివాసాల్లోకి వర్షపు నీరు చేరుతున్నట్లు రోడ్డుపక్కన ఉన్న ఇండ్లవారు పేర్కొనడంతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాం. కోర్టు తీర్పు అనంతరం వంతెనలకు సమాన వెడల్పుతో డబుల్‌రోడ్డును నిర్మిస్తాం

– రవిజేత, ఆర్అండ్‌బి ఏఇఇ. ఆమనగల్లు

## ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈత, తాటి, ఖర్జురా మొక్కల పంపిణీ

### – ఆమనగల్లు ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 06) : తెలంగాణ ప్రభుత్వం వనమహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీతాకార్మికులు, గౌడ కులస్థులు, గీతా సహకార సంఘాలకు చెందిన వారికి ఈత, తాటి, ఖర్జూరా మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన గీతాకార్మికులు, గౌడ కులస్థులు, గీతా సహకార సంఘాల వారు సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు శనివారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాథ్ చౌహాన్ ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు.

## బలహీన వర్గాల మార్గదర్శకుడు జగ్జీవన్ రామ్

### అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బద్రి



యాచారం, మేజర్ న్యూస్ (జులై 06) : యాచారం మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మస్కు బద్రి ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాన మంత్రి నెహ్రూ నాయకత్వంలో ఉప ప్రధానిగా బాబ్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా సేవలు అదించారన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకుడిగా గుర్తింపు పొంది, యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు చింతుల్ల సాయిలు, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్, మస్కు పవన్ కళ్యాణ్, అనిల్ కుమార్, మూలి మహేష్, గోల్కొండ ప్రవీణ్, మస్కు ప్రవీణ్, బాలకృష్ణ, మస్కు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 12న శంషాబాద్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 06) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లికా కన్వేన్షన్‌లో జూలై 12న భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగనుంది. ఈ విషయంపై శనివారం నాడు శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఈ నెల జూలై 12వ తారీకున జరుగబోయే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సయావేశాలు అంత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన ఎమ్మేల్యేలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు, పాల్గొననున్నారన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 1000 మంది బీజేపీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశాల నిర్వాహపై చర్చించడానికి శంషాబాద్ మండల కేంద్రంలోని రాష్ట్ర ముఖ్యనేతలు సమావేశంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, హైదరాబాద్ ఇంచార్జీ అంజన్‌కుమార్ గౌడ్, చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, కో–కన్వీనర్ మహాలింగం గౌడ్, మైలార్ దేవ్‌పల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిశోర్ గుప్త, మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా వడ్ల అరవింద్

**జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి, ఓబిసిమోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్‌ల చేతులమీదుగా నియామకపత్రం అందజేత**



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 06) : నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన వడ్ల అరవింద్ భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమేరకు శనివారం బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్‌ల చేతులమీదుగా అరవింద్ నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లాలో బిజెపి బలోపేతానికి శాయశక్తులా కృషచేస్తానని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధిగా తనకు అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, షాద్‌నగర్ నియోజకవర్గ బిజెపి నాయకులకు అరవింద్ కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06) : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతి సందర్భంగా కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎంతగానో కృషి చేశారని వివరించారు. నాడు స్వాతంత్ర్య సంగ్రామంలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారన్నారు. అలాంటి నాయకుని స్ఫూర్తి కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు ఎనీన్‌కుమార్, కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, రాము, సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్, గోపాల్ ముదిరాజ్, టింకురెడ్డి, సంగారెడ్డి, నరేందర్, ఖాజా, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నప్పటి నుంచే క్రీడల్లో ఉత్సహంగా పాల్గొనాలి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06) : చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని చైర్మెన్ ఆంజనేయులు తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నార్సింగి వీరాంజనేయ వ్యాయమశాలలో 23 ఏళ్లలోపు పురుషులు ఫ్రీస్టైల్ గ్రీకో రోమన్, మహిళల రెజ్లింగ్‌పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యాదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు, కోశాధికారి కొల్లూరు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు హీరాలాల్, లక్ష్మణ్, కైలాష్, శ్రీధర్, శ్రీనివాస్, పాపాలాల్, రాజు, బాల్‌రాజ్, ప్రకాష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన రెజ్లర్లు జులై 14 న యూసుఫ్‌గూడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06): రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో అన్ని సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 1, 5, 13, 21వ వార్డులలో రూ.2.33 కోట్లతో నిర్మించిన నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో స్థానిక మేయర్ లతా ప్రేమ్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని పని చేస్తున్నామన్నారు. అన్ని సమ స్యలను దశలవారిగా పరిష్కరించడమే ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, బుర్ర సాగర్‌గౌడ్, అస్లాంబిన్, నాయకులు పాపయ్య యాదవ్, గోకరి, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, భోగాల శ్రీనివాస్, తలారి ప్రేమ్‌కుమార్, డప్పు నవీన్‌కుమార్, బొర్రా రాందాస్ ముదిరాజ్, లక్ష్మి బాయి, మున్సిపల్ కమిషనర్, పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## – శ్రీధర్‌రెడ్డి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జూలై 06) : రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నది అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ధ్వజమెత్తారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర పదాధికారుల జిల్లా అధ్యక్షుల సమావేశం రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం లోని వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతు కు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను ఇక ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ నెల 8,9 తేదీల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో రైతులకు 2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆర్థిక తోడ్పాటు పంటల బీమా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెమొరాండం తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వనున్నట్టు అలాగే ఇదే డిమాండుతో అన్ని జిల్లా కేంద్రాల్లో కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో రైతు సత్యాగ్రహ దీక్ష జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తామని వీటిని జయప్రదం చేయాలని ఆయన కిసాన్ మోర్చా శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల నుండి పారిపోయే ప్రయత్నం చేస్తున్నది అని ఇదే పరిస్థితి కొనసాగితే రైతులతో కలసి ప్రత్యక్ష కార్యాచరణ కు దిగాలని కిసాన్ మోర్చా శ్రేణులకు పిలుపునిచ్చారు.



సమావేశ నేపథ్యంలో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పురస్కరించుకొని కిసాన్ మోర్చా నాయకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించి జాతీయ పార్టీ పిలుపు మేరకు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో బిజెపి కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాపయ్య గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మారిపల్లి అంజయ్య, జగన్ మోహన్ రెడ్డి, రంగా రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, కుండె వెంకటేష్, కాసాని వెంకటేష్ ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూనేటి కిరణ్ గౌడ్, సింగిడి కృష్ణా రెడ్డి, తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, నిరంజన్ రెడ్డి, నరసింహ రెడ్డి, మహిపాల్, గోవర్ధన్ గౌడ్ చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వివిధ జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు , రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకో రీసెర్చ్ బ్రీడింగ్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల ఆందోళన



కేశంపేట్, మేజర్‌న్యూస్ (జులై 06) : రోజుకు 10 గంటలు పని చేస్తున్నాం... చేసే పనికి తగ్గ వేతనం లేక కుటుంబ పోషణ భారమై రోజు రోజుకూ నరకయాతన అనుభవిస్తున్నామని వేంకటేశ్వర హెచ్చరీస్ (గ్రూప్) కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు... తమకు పనికి తగ్గ వేతనం చెల్లించాలంటూ వెంకో రీసెర్జ్ బ్రీడింగ్ ఫామ్ గేటు ముందు శనివారం కార్మికులు ఆందోళనకు దిగారు... కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని కొత్తపేట, మంగళ గూడెం గ్రామాల శివారుల మధ్య వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్ వెంకో రీసెర్జ్ బ్లీడింగ్ ఫామ్ ఉండగా... ఇందులో సుమారుగా 106 మంది కార్మికులు పనిచేస్తున్నారు.. రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 10 గంటలుగా వెట్టి చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పెరుగుతున్న నిత్యవసర సరుకులు, ఇతర ధరల దృష్ట్యా తమకు కుటుంబ పోషణ భారం అవుతుందని, కనీసం పిల్లలను కూడా చదివించుకునే స్థితిలో లేమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. 2018లో ఇదే తరహాలో ఆందోళన చేస్తే రోజుకు 30 రూపాయల చొప్పున నెలకు 1250 రూపాయలు పెంచారని ఇప్పటికీ వరకు మరల ఒక్క రూపాయి కూడా పెంచలేదని అంటున్నారు. రోజుకు 10 గంటలు పనిచేస్తే 353 రూపాయలు ఇస్తున్నారని ఈ జీతం తో కుటుంబ పోషణ భారం అవుతుందని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తమకు వేతనాలు పెంచాలని కంపెనీ ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌ల ద్వారా సహకరించడం సంతోషం

## – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మహ్మద్ షానవాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06): పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌ల ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకోలేని స్థితిలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ దర్గా ప్రాంతానికి చెందిన మీర్జా షబ్బీర్‌బేగ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌ఓసీ రూ.3 లక్షలను వైద్యానికి ఎమ్మెల్యే సహకరించారు. ఈ సందర్భంగా కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహ్మద్ షానవాజ్ మాట్లాడుతూ.. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రతి పేదోడికి ప్రజల సమస్యల పరిష్కారానికి ఆదరాభిమానాలు పొందుతున్నారని అన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఎమ్మెల్యేకు వివరించానని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఆయన వైద్యానికి ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా, వైద్యానికి ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సహాయం అందిందని వెల్లడించారు.

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 6) : అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధు సూదన్‌గుప్తా, మాజీ ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, మాజీ ఉపసర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, మైనార్టీ లీడర్ బాసిద్, నాయకులు కొజ్జెంకి వెంకటయ్య, సత్యనారాయణ, కందాడ మాణిక్యం, కొజ్జెంకి దుర్గాప్రసాద్, గుడ్డెన్నోళ్ల పెంటయ్య, కుమ్మరి మల్లేష్, సాయి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం



మణికొండ, మేజర్‌న్యూస్ (జులై 06) ః మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ పరిధిలోని శ్రీ సీతారామ చంద్ర అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్సికోత్సవం సందర్భంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ చంద్రస్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు బాగా పడి కరువు లేకుండా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మల్లేషం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్‌గా శివకుమార్ నియామకం



మణికొండ, మేజర్ న్యూస్(జులై 06) ః బీజేపీలో పనిచేసిన ప్రతి ఒక్కరి మంచి గౌరవం లభిస్తుందని ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని నాలుగోవ వార్డు కౌన్సిలర్ వందనకి రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా సెక్రటరీగా, బిజెపి నాయకులు బి. శివకుమార్‌కి ఓబిసిమోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి భాద్యత అప్పగించినందుకు బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సిద్దప్ప, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడే వన మహోత్సవం – ఎమ్మెల్యే రాక

మణికొండ, మేజర్ న్యూస్ (జులై 06) ః మణికొండ మున్సిపల్‌లోని అనంత పద్మనాభస్వామి టెంపుల్ సర్కిల్ వద్ద (కొత్తరోడ్) నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొంటున్నారని ప్రతి ఒక్కరు హజరు కావాలని కొరారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (జులై 06) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పల్ వార్డులలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించవద్దని, జూట్ బ్యాగ్ లను ఉపయోగించాలని తెలిపారు. ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలకు మాత్రమే చెత్తను వేరు చేసి వేయాలని, ఎవరు కూడా చెత్తను బయట వేయరాదన్నారు. రోడ్డుకిరువైపుల పొదలను తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట, ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్రపరుచుట , ఫాగింగ్ చేయుట, దోమ లార్వాను నివారించే రసాయనాలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఇ సత్యనారాయణ, ఏ.ఇ మల్లికార్జున్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఇ.ఇ హరీష్, వర్క్ ఇన్స్పెక్టర్ శివలింగం ,మహేష్ ,జగదీష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను, తాజా మాజీ సర్పంచులను ఆదుకోవాలి
- రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డికి వినతి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 06) ః గ్రామపంచాయతీలలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆవేదన చెందారు. తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లుల విషయమై భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత,నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డిని శనివారం హైదరాబాద్ ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో 2019 – 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీ లుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్య వంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యేకు తెలియజేసినట్లు సంఘం అధ్యక్షుడు తెలియజేసారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి ఐదు నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందక 12,769 గ్రామపంచాయతీ సర్పంచుల యొక్క బాధలు వెలకట్టలేనివని అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు మరియు గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ప్రతిపక్ష నేతకు వివరించినట్లు తెలిపారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారని ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని,ఇట్టి విషయాన్ని గవర్నర్ గారికి వివరించినట్లు సంఘం నేతలు తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మరియు పారిశుధ్య కార్మికుల వేతనాలు మొత్తం వెంటనే చెల్లించే విధంగా అసెంబ్లీ సమావేశాలలో చర్చించి మాకు న్యాయం చేస్తారని విన్నవించినట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, ఉపాధ్యక్షులు సుర్వీ యాదయ్య గౌడ్, నత్తి మల్లేష్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సాధ మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీరామ్ రెడ్డి,మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజుల కోసం పులి చర్మంను తలపించే వస్త్రాలు





జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (జూలై 06):బోనాల ఉత్సవాల్లో పోతరాజులకు ప్రత్యేక స్థానముంది. పోతరాజంటే ఏడు గురు అక్కల ముద్దుల తమ్ముడు అమ్మవారిని పొలిమేర నుంచి గ్రామంలోని దేవాలయానికి తీసుకొచ్చేటప్పుడు,సాగనంపేటప్పుడు రక్షకుడిగా ముందు నడుస్తూ ఉంటాడు తమ్ముడు పోతరాజు.చూపిన దారిలోనే అమ్మవార్లు నడుస్తారని భక్తులు బావిస్తారు. పోతరాజు గావుతో శాంతించి పొలిమేర దాటుతారని నమ్ముతుంటారు. బోనాల జాతరలో పోతరాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకుంటాయి. శరీరం నిండా పసుపు, కుంకుమ పూసుకొని, చేతిలో చెర్నాకోల, కళ్ళకు కాటుక, నోట్లో నిమ్మకాయలతో నృత్యం చేస్తూ వేలాది మంది భక్తజన సందోహం నడుమ పోతరాజు చేసే సందడి అంతా ఇంతా కాదు. అమ్మవారికి నైవేద్యం సమర్పించే సమ యంలో అతను కొరడాలతో చేసే నృత్యం కన్నులపండువగా ఉంటుంది... పోతూ రాజుల కోసం పులి చర్మంను తలపించే వస్త్రాలు సిద్ధం... తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలు తెలిపే బోనాల ఉత్సవలలో పోతూరాజుల కోసం పాత బస్తి మదీనా చౌరస్తాలో గల నూటఇరువై సంవత్సరాలు చరిత్ర కలిగిన మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇల్యాస్ బుఖరి, ప్రజల అభిష్టం మేరకు ఈ సంవత్సరం పోతూ రాజులకు పులి చర్మంను తల పించే బట్ట (వస్త్రం) ను ప్రత్యేకంగా తయారు చేయించారు. పోతూరాజులకు పులి చర్మంను తలపించే బట్టను తొడిగిస్తే మరింత ఆకర్షనగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు తమ షాప్ లో పులి చర్మంను తల పించే బట్ట, (వస్త్రం) మీటర్ 150, నుంచి 350, దరకు అందు బాటులో ఉన్నయని మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహ మ్మద్ ఇల్యాస్ బుఖరి తెలిపారు. తెలంగాణ సాంస్కృతిని చాటే బోనాల పండుగకు చాటుతాయని బోనాలు నిర్వహించే వారు తమ షాప్ లో వస్త్రంతొ పాటు చెర్ల కోళ్ల కూడ నాణ్యమైనవి లభిస్తున్నాయన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 06) : భారత దేశ మాజీ ఉపప్రధాని సంఘ సంస్కర్త స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కందుకూరు మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షులు గాదె కుమార్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా గాదె కుమార్ మాట్లాడుతూ...బాబుజీగా ప్రసిద్ది చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని అన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల 5న బాబూ జగ్జీవన్ రామ్ పు ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతం. దేవి,ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారని తెలిపారు. 1936–1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత–పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో... మండల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీజ్, మండల్ కోఆర్డినేటర్ మొహమ్మద్ అఫ్జల్ బేగ్, డిల్లి శ్రీధర్ ముదిరాజ్, ఎగ్గిడి జగదీష్,సౌదపు వెంకటేష్ గౌడ్,వరికుప్పల బాబు,డిల్లి వెంకటేష్,కాకి సంతోష్ కుమార్,గాడేలా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి ఎంతో అవసరం

● కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి ● బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపణీ చేసున్న కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 06) : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పోచారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థులకు స్థానిక కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి తన సొంత ఖర్చులతో నోట్ బుక్స్, పెన్సిల్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ భవితను నిర్ణయించేది తరగతి గదులేనని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపించగానే బాధ్యత తీరిందని తల్లిదండ్రులు ఊరుకోకుండా వారిని బాల్య వయస్సు నుండే క్రమశిక్షణ నేర్పించే విధంగా చూడాలని కోరారు. విద్యార్థులకు క్రమశిక్షణ ఎంత అవసరమని, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతు ందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని



బదిలీపై వెల్తున్న ఉపాధ్యాయురాలను పూలమాలలు శాలువాలతో సత్కరించిన కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి.

తెలిపారు. అనంతరం బదిలీపై వెల్తున్న ఉపాధ్యాయురాలు ఏ.స్వప్న, పి.సంగీత, ఎస్.మంజూలను పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీ యమని గుర్తు చేశారు. ఉపాధ్యా వృత్తి ఎంతో ఉత్తమమైనదని, విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకటి బాల్‌రెడ్డి, రాజీవ్ గృహకల్ప మాజీ అధ్యక్షులు బలరాం, గోకారం అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు దేవందర్, 9వ వార్డు అధ్యక్షుడు శ్రీను గౌడ్, ఉపాధ్యక్షుడు విగ్నేష్, మహిళా అధ్యక్షురాలు దీప్తి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు, ఆదర్శ యూత్ అధ్యక్షులు బాబు రావు, నాయకులు శివచౌదరి, మధు, బోదా సురేష్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు సరిత, జంగారెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ బుక్స పంపిణీ చేసిన కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి.

# సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి. కేషురాం.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 06)ః విదేశీవిశ్వవిద్యాలయాలలో పీజీ, డాక్టరేట్ కోర్సులను అభ్యసించడానికి స్కాలర్షిప్, ఆర్థిక సహాయం కోసం అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంభందించి మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.కేశూరాం (ఇంచార్జ్ ) శనివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ...విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టరేట్ కోర్సులలో జనవరి ఫస్ట్ 2024 నుంచి జూలై 31, 2024 వరకు ప్రవేశం పొంది, అన్ని అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులు రీరీర్ఫ్ఱజ్ఝుఝ్ఝు ఏఙ్ఛటట.ఛిజజ.జౌరి.జీ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ – పోర్టల్ ఈ నెల 8 నుంచి ఓపెన్ అవుతుందని, ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ గడువు ఆగస్టు 7, సాయంత్రం 5 వరకు ఉందని ఆయన వెల్లడించారు.మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో కాని 9492037940, 9000168256 లకు సంప్రదించవచ్చని ఆయన వెల్లడించారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్**



మొక్కలు నాటిన బిజెపి నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై 06)ః సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యతగా ఒక మొక్కనాటాలని బిజెపి పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ అన్నారు.మండల పరిధిలో ఘనపూర్ గ్రామంలో దీన్ దయాల ఉపాధ్యాయ జన్మదిన సందర్భంగా మొక్కలునాటారు.ఈ కార్యక్రమం లోబిజెపి మండల అధ్యక్షులుసురేష్, నాయకులు రామచంద్రయ్య, రాములు, ఆంజనేయులు, హనుమంతు,శివ,నరేష్ రాములుతదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ముఠాలతో దౌల్తాబాద్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ రవి గౌడ్**



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 06)ః దౌల్తాబాద్ మండల ప్రజలు గత కొద్దికాలం నుండి గ్రామాల్లో అంతర్రాష్ట్ర ముఠాలు చెడ్డి పార్టీ గ్యాంగ్ ముఠాలు పట్టణాల్లో గ్రామాల్లో తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తున్నారు. కావున దౌల్తాబాద్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. దూర ప్రాంతాలకు పనిమీద బయటికి వెళ్ళినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో అనుమానంగ ఎవరైనా తిరుగుతున్నట్లు కనిపించిన 100కు కాల్ చేయాలన్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో రాబిట్ డ్యూటీ నిర్వహించే కానిస్టేబుల్స్ తో పాటు ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి గ్యాస్తీదళం కింద ఐదు మంది యువకులు రాబిట్ కానిస్టేబుల్స్ తో పాటు గ్రామంలో తిరిగితే దొంగతనాలను అరికట్టవచ్చు అన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 6): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ప్రాథ మిక పాఠశాల బాపల్లి తండా ఉపాధ్యాయులు గౌరారం గోపాల్ బదిలీపై వెళ్లడంతో కాంగ్రెస్ నాయకులు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామ పాఠశాలలో సుదీర్ఘకాలంగా పని చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎం తో తోడ్పాటును అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాపల్లి సంతోష్‌నాయక్, మహేందర్‌సింగ్, రుక్యానాయక్, హీర్యానాయక్, బిక్యానాయక్, రాములు, ఎస్ఎంసీ, ఏపీసీ సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జూలై, 06):సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాలు, వేధింపులు, బెదిరింపులకు గురికాకుండా ఉండేందుకు సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు సూచించారు. మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో అనురాగ్ యూనివర్సిటీ ఐఈఈఈ, సిఐఎస్, ఎన్ఎస్ఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంయుక్తంగా డిజిటల్ లిటరసీ ఫ్రమ్ టాక్స్ టు థాట్ అనే అవుట్రిచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం తృప్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, టీ. విద్యాసాగర్, అనిశ్చంద్రరెడ్డి, డాక్టర్ ఏ. మల్లికార్జున రెడ్డి, ప్రొఫెసర్ వి. విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయూలో ది ఫ్యూచర్ ఇస్ కనెక్ట్ కార్యక్రమం



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (జూలై, 06): ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ లో ని ఏయూలో శుక్రవారం అనురాగ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ క్లబ్ ఆఫ్ అనురాగ్ యూనివర్సిటీ 80 మంది విద్యార్థులతో ది ఫ్యూచర్ ఈజ్ కనెక్ట్ మరి యు ఎన్ హాన్స్ బై ఆర్టిఫిషి యల్ ఇంటలిజెన్స్ అండ్ రోబోటిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏఐ విభాగా ధిపతి డాక్టర్ ఎ. మల్లికార్జునరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తు నిజజీవి త ఉదాహరణలు మరియు దాని చరిత్ర, కొన్ని ప్రోటో కాల్ల గురించి కాగ్నిటివ్ రేడియోలు, స్మార్ట్ పార్కింగ్ మరియు మెషిన్ లెర్నింగ్ మరియు రోబోటిక్స్ రంగాలలో మరిన్ని కొత్త సాంకేతిక సంఘటనలు సెషన్ లో స్పీకర్ మరియు పాల్గొనే వారి మధ్య గొప్ప పరస్పర చర్య జరిగింది. సహ వ్యవస్థాపకులు చంద్ర శ్రీవాస్తవ ప్రసంగం పాల్గొన్న వారిచే అభినందించబడింది.

# అంత్యక్రియలకు ఎస్కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



మర్పల్లి, మేజర్‌న్యూస్ (జులై 06)ః మర్పల్లి మండల పరిధిలోని మల్లికార్జున గిరి గ్రామనికి చెందిన అర్జున్ గారి లక్ష్మి మరణించారు.. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి గారు ఆమె అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక నాయకులు అశోక్ గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి కుటుంబ సభ్యులకు ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 07 జూలై 2024

# మందు బాబులకు అడ్డాగా... బోగారం హెూలీ మేరీ కాలేజ్

మొదటిపేజీ తరువాయి... చర్చించుకుంటున్నారు హెూలీ మీది కళాశాల కట్టుదిట్టమైన సెక్యూరిటీ ఉందని అంటూనే మరి కళాశాలలోనికి అక్రమ చాటుగా మద్యం ఎలా వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది సీట్ల అమ్మకాల విషయంలో లక్షలు డిమాండ్ చేసే హెూలీ మేరీ కళాశాల యాజమాన్యం తమ బిడ్డలు అక్రమ మార్గంలో పోతుంటే బోగారం గ్రామంలోని హెూలీ మేరీ ఇంజనీర్ కళాశాల విద్యార్థులు మద్యం మహమ్మారికి రోజురోజు చేరుతున్నాట్లు తెలుస్తుంది. విద్యాభ్యాసం నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వారు బ్రేక్ సమయంలో ఏం చేస్తున్నారనే కనీస బాధ్యత మరిచి నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు దొంగ చాటుగా మద్యం తీసుకువచ్చి కళాశాల పరిసరాల్లో సేవిస్తున్నట్టు అక్కడ స్థానికులు చర్చించుకుంటున్నారు హెూలీ మేరీ కళాశాల కట్టుదిట్టమైన సెక్యూరిటీ ఉందని అంటూనే మరి కళాశాలలోనికి అక్రమ చాటుగా మద్యం ఎలా వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది. సీట్ల అమ్మకాల విషయంలో లక్షలు డిమాండ్ చేసే హెూలీ మేరీ కళాశాల యాజమాన్యం తమ బిడ్డలు అక్రమ మార్గంలో పోతుంటే ఎం చర్యలు తీసుకుంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీజేఎంసీలో ప్రమాదకరంగా మారిన 11 కేవీ విద్యుత్ స్తంభాన్ని మార్చాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ ప్రాంతంలోని ఓంనగర్ కాలనీ ప్రధాన రోడ్డులో ప్రమాదకరంగా 11 కేవీ విద్యుత్ స్తంభం మారిందని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారిందని, మార్చాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. ఎప్పుడు పడిపోతుందో అని భయాందోళనకు స్థానికులు గురవుతున్నారు. ఇంత ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఉంటే కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రమాదం జరిగాక హడావిడి చేసే అధికారులు ముందుగానే స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని మార్చాలని ఆయన కోరారు.

## హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 06) : విద్యార్థులకు హరితహారం కార్యక్రమంపై బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో శ్రీ చైతన్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శ్రీ చైతన్య పాఠశాలలో స్మార లివింగ్ కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, ఏజీఎం విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కలు నాటాలని, నాటిన మొక్కను పెంచాలని సూచించారు. అనంతరం ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డీన్ సుగుణాకర్‌లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా, అకాడమి ప్రిన్సిపల్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ షఫా, డీన్ వంశీధర్, ఐఐఎల్ ఇంచార్జ్ శేఖర్, ఐకాన్ ఇంచార్జ్ నర్సింహ్మా, సి బ్యాచ్ ఇంచార్జ్ సమీరా, సింహారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు : జగ్జీవన్‌రామ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 6) : అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పోరాడిన యోధుడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులరహిత సమాజం కోసం బాబు జగ్జీవన్ ఎంతో పాటుపడ్డారని, దళితులు ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులుగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, అడెట్ల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఆశోక్, చంద్రశేఖర్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, అభిలాష్‌బాబు, మల్గారి మధుకర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, జైపాల్‌గౌడ్, చాకలి శ్రీనివాస్, గణేష్, జైసింహారెడ్డి, సుభాన్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, విష్ణు, హర్శిత్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కటికెల శ్రీహరి

మహేశ్వరం, మేజర్‌న్యూస్ (జూలై 06) : సమాజ్‌వాది పార్టీ తెలంగాణ శాఖ రాష్ట్ర కార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం కేంద్రానికి చెందిన కటికెల శ్రీహరి ముదిరాజ్ నియామకమయ్యారు. శనివారం సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్ సింహాద్రి రాష్ట్ర కార్యదర్శిగా నియామిస్తూ నియామక పత్రం అందజేశారు. సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన శ్రీహరి గతంలో బహుజన సమాజ్ పార్టీలో జిల్లా ,రాష్ట్ర స్థాయి పదవుల్లో కొనసాగారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ....తన పై నమ్మకంతో పదవి ఇచ్చిన సింహాద్రికి కృతజ్ఞతలు తెలియజేవారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారు

### బిజెపి రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్, మేజర్ న్యూస్ (జులై 06) : జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు అమ్మ పేరున ఒక మొక్క నాటే కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం శ్రీరాములు కార్యాలయం ఆవరణలో అమ్మ పేరున మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శ్యాం ప్రసాద్ ముఖర్జీ కన్న కలలు ప్రతి ఒక్క ఆశయాన్ని నెరవేస్తున్న మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మోడీ పిలుపుమేరకు యావద్దేశం మొత్తం సంఘటితమై పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమంలో విధిగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ఏనుగు రామిరెడ్డి, తోటా ప్రతాపరెడ్డి, నిమ్మల రవి కాంత్ గౌడ్, రవి గౌడ్, జెనిగే శ్రీశైలం, నర్సింగ్ యాదవ్, కొండల్ యాదవ్, కృష్ణ యాదవ్, కుమారాచారి ,నిష్కాంత్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని, ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్లాలి : తిమ్మని గిరీష్



బాలాపూర్, మేజర్ న్యూస్ (జులై 06) : బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, ఆయన మహోన్నత వ్యక్తి భారత ప్రధానిగా ఎనలేని సేవ చేశారని యువత ఆయన అడుగుజాడలలో నడుస్తూ ఆయన యొక్క స్ఫూర్తిని, ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని నాయకులుతో పాటు బి ఆర్ఎస్ బాలపూర్ ఉపాధ్యక్షుడు తిమ్మని గిరీష్ అన్నారు. శనివారం నాడు బిజేఆర్ యువజన సంఘం బాలాపూర్ గ్రామ ఆవరణ కార్యాలయంలో జోన్నాడ నర్సింగరావు ఆధ్వర్యంలో సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూల మాలేసి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. బాబు జిగా ప్రసిద్ధి చెందారు. జగ్జీవన్ రావ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు. ఈ సందర్భంగా మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బొర్రా రవికుమార్, గురవని నర్సింగరావు, పగడాల ఉమేష్, ఇబ్రహం, యాదగిరి, బాబు జగ్జీవన్ రామ్, సంఘం ఉపాధ్యక్షులు గూడూరు నాగార్జున, కిన్నెర అనిల్, బార్కాసు చందు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ స్వర్గీయ బెర్లు అనురాధ ప్రథమ వర్ధంతి




బాలాపూర్, మేజర్ న్యూస్(జులై 06): లార్డ్స్ పాఠశాలల డైరెక్టర్ స్వర్గీయ బెర్లు అనురాధ ప్రథమ వర్ధంతి శనివారం నాడు లార్డ్స్ పాఠశాలలో నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వర్గీయ అనురాధ చిత్రపటానికి పూలమాల వేసి తన యొక్క ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ... స్వర్గీయ అనురాధ మేడంకు ఉన్నతమైన ఆలోచనలు ఇతరులతో సహృదయతను కొనియాడారు. విద్య పట్ల ఆమెకు గల భావాలను ముందుచూపులు గుర్తుచేసుకొని గత స్మృతులు నెమరు వేసుకున్నారు. రోజు మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆమె మరణం తమకు ఎంతో బాధ కలిగించిందని అన్నారు.
వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... అనురాధ యొక్క అనుభవాన్ని ఆశయాలను గుర్తు చేశారు. ఆమె జ్ఞాపకాలను మెమరీ వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి సంతోష్, భానూరు శ్రీనివాసరెడ్డి, ఇన్చార్జి రేఖ, ఉపాధ్యాయ విద్యార్థి బృందం పాల్గొని అనురాధ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్య క్రమం పురస్కరించుకొని అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు పెన్నులు, పండ్లు, పంపిణీ చేశారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో పల్లకి సేవ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 06) : పట్టణంలోని చౌదమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. శనివారం ఆలయంలో భక్తులు స్వామివారి ప్రతిమను పల్లకిలో పెట్టి మంత్రోచ్ఛరణల మధ్య పల్లకి సేవను వైభవంగా నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... శ్రీ ఆంజనేయ స్వామిని పూజించడం వల్ల ఎంతో మంచి జరుగుతుందని అన్నారు. ప్రతి శనివారం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుందని, పల్లకి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడి తట్టుకునేందుకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలంగౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు, భజన బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మేయర్ల ఫోరం 2024 అవగాహన సదస్సు లోనీ అంశాలు మంత్రి శ్రీధర్ బాబుకు వివరించిన మేయర్

బాలాపూర్, మేజర్ న్యూస్ (జులై 06) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతా నర్సింహారెడ్డి అంతర్జాతీయ మేయర్ల సదస్సు 2024 ఇండోనేషియా కు వెళ్లి సదస్సు పూర్తి అయిన అనంతరం స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఐటీ శాఖ మంత్రి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు కు అంశాలు వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆమె కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేయర్ల సదస్సులో జరిగిన విషయాలను అభివృద్ధి అంశాలను అవగాహన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గిరి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరిత మైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని, ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ కోరారు

## మాకు న్యాయం చేయండి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న బాధితులు వేడుకోలు

### - బాధితులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగంలో డబ్బాలు ఉన్న వారు ఆదుకోవాలని వ్యాపారస్తులు శనివారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెళగొంది వీరన్న లను కోరారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ డబ్బాలు తొలగిస్తారని, వేసుకున్న డబ్బాలకు అద్దె చెల్లించాలని అడుగుతున్నారని వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులతో మొరపెట్టుకున్నారు. చాలా సంవత్సరాల పాటుగా తాము డబ్బాలలో వ్యాపారం చేసుకుంటూ ఇక్కడ జీవనం కొనసాగిస్తున్నా మన్నారు. మాకు న్యాయం చేయాలంటూ వ్యాపారస్తులు కాంగ్రెస్ నాయకులను కోరారు. అందుకుగాను కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని వ్యాపారస్తులకు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు హరీష్ కుమార్, జంగిడి రవి, మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక దగ్గర మొక్కలు నాటిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామం లో శనివారం నాడు రైతు వేదిక. దగ్గర అగ్రికల్చర్ అధికారులు. గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి చెట్లను నాటారు ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు కోట్ల జ్ఞానేశ్వర్ రెడ్డి వ్యవసాయ ఏఈఓ శివ గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు

## పీహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పి. హెచ్. సి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి ఆదేశించారు. శనివారం హన్వాడ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి తహశీల్దార్ కార్యాలయం,ఎం.పి.డి. ఓ కార్యాలయం,కె.జి.బి.వి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయం లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఏం.పి.డి. ఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం ను తనిఖీ చేశారు.ప్రజాపాలన కేంద్రం లో గృహ జ్యోతి జీరో విద్యుత్ బిల్లు,మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కి సంబందించి దరఖాస్తులు సవరణలకు చేసుకోవాలని అన్నారు. సవరణ ఆధార్,గ్యాస్ బిల్లు,విద్యుత్ కనెక్షన్ రశీదు సంబంధిత డాక్యుమెంట్ లు జత పరచి సవరణ చేసుకోవాలని సూచించారు. పి. హెచ్. సి.లో గర్భిణీల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీలు ,ప్రసవాలు గురించి తెలుసుకున్నారు.ప్రసవాలు జరిపించేందుకు గర్భిణీ లను వైద్య సేవలు అందించేలా డాక్టర్ లు,వైద్య సిబ్బంది సేవలు అందించాలని,నిర్లక్ష్యం వహించ వద్దని తెలిపారు. కె.జి. బి.వి లో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం సరిపడా కడుపు నిండా భోజనం అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ కిష్టా నాయక్,ఎం.పి.డి. ఓ యశోద తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు

### - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### - మీడియా సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు - ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించే దిశగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ కావడాన్ని అపహస్యం చేయడం విడ్డూరం అని పార్టీ ఫిరాయింపులపై నిరంజన్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అన్నారు శనివారం సాయంత్రం అచ్చంపేట పట్టణంలోని ప్రజా భవన్ లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి .షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ .కల్వకుర్తి ఎమ్మెల్యే నర్సిరెడ్డి నారాయణరెడ్డి .నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు గత ప్రభుత్వ హాయంలో మీరు చేసినటువంటి పార్టీ ఫిరాయింపులు గుర్తుకు రాలేదా అని విమర్శించారు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చల వేదిక ద్వారా అపస్మృతంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా భేటీ కావడం శుభ పరిణామమని కొనియాడారు మా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు మి స్థాయిని మించి మాట్లాడితే ఉరుకునే ప్రసక్తే లేదని ముక్తకంఠంతో ఖండించారు వనపర్తి లో నువ్వు చేసిన అభివృద్ధి ఎంటో అందరికీ తెలుసని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించిన సిగ్గు లేకుండా మాట్లాడడం మి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, అన%శీ%త రెడ్డి , ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## త్యాగానికి దక్కిన ప్రతిఫలం

### - వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కొత్తకాపు రామకృష్ణారెడ్డి - ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు





**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** ఓ వ్యక్తిని కష్టకాలంలో నమ్ముకుని అతని కష్టాలలో భాగస్వామ్యం అయితే భవిష్యత్తులో అంతకు మించి ఉన్నత స్థానంలో ఉండొచ్చు అనే దానికి మోజర్ల గ్రామానికి చెందిన కొత్తకాపు రామకృష్ణారెడ్డి నిదర్శనం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి పని చేశారు. అదే పార్టీలో పెద్దమందడి ఎంపీపీగా ఉన్న మేఘారెడ్డి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలు నచ్చక మేఘారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లిన మేఘారెడ్డి వెంట మోజర్ల గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి మేఘారెడ్డి వెంట నడిచారు. అందరూ అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ నుంచి వనపర్తి ఎమ్మెల్యేగా తూడి మేఘారెడ్డి గెలవడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మేఘారెడ్డి వర్గీయుల్లో ఎంతో ఆనందం వెల్లివిరిసింది. ఈ క్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని శుక్రవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా రామకృష్ణారెడ్డికి అవకాశం దక్కింది. ఒక వ్యక్తిని విడవకుండా వెంటుంటే ఎలాంటి మేలు జరుగుతుందో ఈ ఎంపిక సాక్ష్యంగా చెప్పవచ్చు. రామకృష్ణారెడ్డి ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారు శ్రీనివాస్ గౌడ్ నియామకం కావడంతో శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువత ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, శ్రీరంగాపురం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ చిన్నగౌడ్, యువత నాయకులు పాటకోట రాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరారు.

### – *మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన రేవల్లి మండల నాయకులు*

నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ యార్డు చైర్మన్ బండారి శ్రీనివాస్ గౌడ్ మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసినందుకు రెండవసారి మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో వనపర్తి జిల్లా నాయకులు బాదపెల్లి సురేష్ గౌడ్, రేవెల్లి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడిగంటి రామచందర్ , సురేందర్ గౌడ్, సతీష్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం




శామిర్ పేట,మేజర్ న్యూస్(జులై,06):తూముకుంట మున్సిపల్ దేవర యంజాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులు.. సుధాకర్,సుధాకర్ రెడ్డి,రాంమోహన్, రాణి, రేష్మ,రాధిక అనే ఉపాధ్యాయులకు శనివారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ స్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్, అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కట్ట మీన, తూముకుం టా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి,డా.సింగం రామ రావు,రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహా రెడ్డి,పూజారి రామ చార్యులు, ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ మాట్లాడుతూ... ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకొచ్చారని వారి సేవలను కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో బాధ్యతగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. అట్లాగే పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలనిపించి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి కృష్ణ,రెడ్డి,ప్రశాంత్, మంజు లత,తిరుమల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు రూ 2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జులై 06):
అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి క్రిష్ణా రెడ్డి లను కలిశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ, వినతి పత్రం అంద జేశారు. అనంతరంతెలంగాణ అంగనవాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. శోభారాణి, అధ్యక్షురాలు జి. సునీతలు మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పనిచేస్తున్నారనీ, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారని, ఈ సమ్మె సందర్భంగా గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ కు 2 లక్షలు, హెల్పర్స్కు 1 లక్ష పెంచుతామని, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అంటూ, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని అమలు చేయాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి కూడా వారు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు అంజమ్మ, తిరుమల, రేణుక, సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ప్రధాని పిలుపును స్వీకరించి అమ్మ పేరుతో మొక్క నాటాలి

## – మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ



గొంగళ్ళ బాలేష్ తన తల్లి మణెమ్మతో కలసి మొక్కను నాటుతున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 06) :
ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించాలని ఇస్మాయిల్ ఖాన్ గూడ మాజీ సర్పంచ్ గొంగళ్ళ మాధవి బాలేష్ కురుమ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలోని తన నివాసంలో ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు శనివారం బాలేష్ తన తల్లి మాజీ సర్పంచ్ గొంగళ్ల మణెమ్మతో కలసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా బాలేష్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంతో వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఇలాంటి తరుణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ వారి తల్లి పేరుతో మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు శివ కుమార్ నాయక్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, తౌర్య నాయక్, ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, కిసాన్ మోర్చ అధక్షుడు వీరా రెడ్డి, ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి గోరిగె శ్రీనివాస్, నాయకులు రావుల శ్రీకాంత్, బాలు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన కొత్త పాలక వర్గం ప్రతినిధులు

- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెప్పిన పాలక వర్గం
- ఛైర్మన్ బాల్ రెడ్డి అధ్వర్యంలో కలిసిన ప్రతినిదులు



ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెపుతున్న బాల్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 06): తాండూరు మార్కేట్ కమిటి కి కొత్తగా నియామకం ఇన పాలక వర్గం ప్రతినిధులు శనివారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ కలసి ధన్యవాదాలు తెలిపారు హైదరాబాద్ నగరంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే ను కలిశారు ఈ సందర్భంగా పాలక వర్గం ప్రతినిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి ధన్యవాదాలు చెప్పారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ కొత్తగా ఛైర్మన్ ఇన బాల్ రెడ్డి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుడా బాల్ రెడ్డి తో పాటు డైరెక్టర్స్ ను ఘనంగా సన్మానించారు కొత్త పాలక వర్గం రైతుల సేవలో నడుచుకోవాలి అని అన్నారు తాండూరు మార్కేట్ కమిటి అభివృద్ది కోసం నిరంతరం కృషి చేస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు అంతకు ముందు ఉదయం పూట కుడా తాండూరు లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి నీ కుడా కలసి ధన్యవాదాలు చెప్పారు మార్కేట్ కమిటి పాలక వర్గం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో మార్కేట్ కమిటి నీ అభివృద్ది చేస్తా అని కొత్త ఛైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు.

# మురుగు నీటి తొలగించాలనీ కలెక్టరకు నివేధిస్తా...

## మర్పల్లి పాఠశాలలను తనిఖి చేసిన డి.ఇ.ఓ రేణుకాదేవి



పాఠవాలల విద్యార్థులను ప్రశ్నిస్తున్న డిఇఓ

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై06)మర్పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను, బూచన్‌పల్లి, కస్తూర్బా పాటశాలలను జిల్లా డిఇఓ రేణుకాదేవి, తనిఖి చేశారు.పాఠశాలల విద్యార్థులకు ఇచ్చిన పాట్యపుస్తకాలు, యూనిఫార్మ్‌ల ను, ఇచ్చినారా లేదాఅంటూ డిఇఓ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పామర్యాలను అడిగి తెలుసుకున్నారు. బూచన్‌పల్లి పాఠశాలలో మద్యాహ్నా బోజనంను ఆమే పరిశీలించారు. నాణ్యమైనాబోజనం అందించాలనీ సూచించారు. కస్తూర్బా పాఠశాలలో ఆవరణలో మురుగునీరు చేరుతుందనీ ఆనీటి తొలగించుకొనుటకు జిల్లా కలెక్టర్‌కు నివేధిస్తున్నట్లు ఆమే తెలిపారు ఈకార్యక్రమంలో సిఆర్‌పి యాదయ్య తదితరులు పాల్గోన్నారు.

# నేడు లోయర్ ట్యాంక్ బండ్ దగ్గర నిర్వహించే కట్ట మైసమ్మ బోనాలను విజయవంతం చేయాలి

- కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి మారుతి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 06): నేడు నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ దగ్గర నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ బోనాలను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షుడు కుమ్మరి మారుతి తెలిపారు. ఈ బోనాల వేడుకలు నేడు మధ్యాహ్నం 12.30 గంటలకు రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరుపు తున్నట్లు తెలిపారు.కావున వికారాబాద్ జిల్లా కుమ్మర సంఘం కుమ్మర బంధు వులందరూ తప్పక హాజరై ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆలియాబాద్ ప్రాథమిక పాఠశాల్లో సన్మానం పొందిన బదీలి ఉపాధ్యాయులు

## బదీలి అయిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 06) బదీలి అయిన పాఠశాల ఉపాధ్యాయుల ను శనివారం గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పుష్పలత, విజయలక్ష్మీ, రమేష్ లు ఉపాధ్యాయ లుగా పనిచేస్తుఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు బదీలి అయి వేళ్ళారు. ఈ పాధ్యాయులు విద్యార్థులకు విశేషంగా సేవలనందిస్తు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా ఆలియాబాద్ పాఠశాలలో శనివారం బదీలి అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. బదీలి అయిన ఉపాధ్యాయులను మాజీ ఎంపీటీసీలు, సగ్గు శ్రీనివాస్, కోడూరి అశోక్, బీఆర్ఎస్ నాయకుడు తాళ్ళ జగదీశ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి విజయ్కుమార్, తదితర నాయకులు అభినందిస్తు ఘనంగా సన్మానించారు.